కర్నూలు । నంద్యాల
వార్త
12 మార్చి 2023 ఆదివారం పేజీలు 4

# మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రముఖ న్యాయవాది తులసీరెడ్డి

**- ఈనెలాఖరులో పార్టీలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు ..అదిష్టానం నుంచి పిలుపు**

**నంద్యాల, మార్చి 11, ప్రభాతవార్త:** టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతో నంద్యాలకు చెందిన సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి శనివారం కలిసి చర్చించారు. పార్టీ కార్యాలయం నుంచి పిలుపురావడంతో హుటాహుటిన తులసిరెడ్డి హైదరాబాద్ వెళ్లారు. అనంతరం ఆయనతో గంటపాటు రహస్యంగా అనుచరులతో కలిసి చర్చలు నిర్వహించారు. త్వరలో పార్టీలో చేరాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకోడ్ ఉండడంతో ఇన్ని రోజులు అగామని, అదిష్టానం నుంచి పిలుపురావడం, మాజీ ముఖ్యమంత్రి నుంచి గ్రీన్ సిగ్నల్ లభించడంతో ఈనెలాఖరులోపు తన అనుచరులతో పార్టీలో చేరేందుకు సిద్దమయ్యారు. గతంలో మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతూ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తు అండదండగా ఉండేవాడు. గతంలో ఇతనిపై కొందరు దాడికూడ చేసి హత్యయత్నం కూడ జరిగింది. నియోజకవర్గంలో అందరి ఆశీస్సులతో ప్రజానాయకుడిగా ఎదుగుతూ ఉన్నాడు. సొంత గ్రామమైన నంద్యాల పక్కన కొత్తపల్లె గ్రామంలో సర్పంచ్ పదవిని తనమనిషినే గెలిపించుకున్నాడు. పేదలకు సహాయం చేస్తు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి టిడిపి పార్టీకి మరింత బలం ఇవ్వడంతో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని తన అనుచరులు కోరుకుంటున్నారు. హైదరాబాద్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో శాలువకప్పి పూలమాల ఇచ్చి తాతిరెడ్డి అభినందించారు. ఆయన వెంట నాగేశ్వర్‌రెడ్డి, చాంద్‌బాష, జాకీర్‌తో పాటు పలువురు ఇతర అనుచరులు పాల్గొన్నారు.



- ఊసేలేని వ్యవసాయనికి ఉపాధి అనుసంధాన పక్రియ..
- వ్యవసాయానికి అనుసంధానించాలని ఏళ్ల తరబడి కోరుతున్న రైతులు
- ఉపాధి నిధులను తమకు నచ్చిన పనులకు వాడుతున్న ప్రభుత్వాలు
- కూళీలు దొరక్క ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు..
- ఉపాధితో అసరా కల్పించాలంటున్న రైతులు

రైతుకిచ్చిన హామీని విస్మరిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు..

**భారమవుతున్న వ్యవసాయం..**







# ఉపాధి రైతన్నకు.. ఊరటనిచ్చేదెన్నడు..!

**కొలిమిగుండ్ల, ప్రభతవార్త :**

అందరికీ అన్నంపెట్టే అన్నదాత అడుగడుగునా నిర్లక్ష్యానికి గురవుతూనే వున్నాడు. ఆదుకుంటామని హామీలు గుప్పిస్తున్న రాజకీయ నేతల హామీలు నీటి మూటలుగానే మిగిలి పోతున్నాయి. రాష్ట్రంలో, దేశంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన వ్యవసాయానికి అసరాగా జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనిని అనుసంధానం చేస్తామని అన్నదాతలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత కొన్ని సంవత్సరాలుగా హామీలు గుప్పిస్తూనే వున్నాయి. ఎన్నికల సమయంలో సైతం ఉపాధిహామి పనిని వ్యవసాయానికి అనుసంధానం చేసి అన్నదాతలకు అండగా నిలుస్తామని రాజకీయ నేతలు ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తారు. ఎన్నికల అనంతరం ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో రైతన్నలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఉపాధిహామీ అనుసంధానంతో కష్టాల్లో వున్న తమకు అర్థిక వెసులుబాటు లభిస్తుందని అశలు పెట్టుకున్న రైతులకు భంగపాటే ఎదురవుతోంది.

• వివరాలు 2లో

# ఎన్నికల నిబంధనల ఉల్లంఘిస్తే ఉపేక్షింపం

**- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్**
**- భారీ పోలీస్ భద్రతతో ఎన్నికలు**

**నంద్యాల క్రైం, మార్చి 11, ప్రభాతవార్త:** ఎన్నికల నిబంధనల నియమావళిని పాటించాలని ఒకవేళ చట్టాన్ని ఉల్లంఘీస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించమని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రింట్ అండ్ ఎల్రక్టానిక్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 13న జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా భారీ భద్రత బందోబస్తు ఏర్పాటు చేశామని ఎన్నికలు పకడ్బందిగా, నిష్పక్షపాతంగా, పారదర్శ కంగా విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల నిబంధనలు అందరు పాటించాలని నిబంధ నలు ఉల్లంఘించినట్లు తమదృష్టికి వస్తే కఠిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలకు పాల్పడితే సహించేది లేదన్నారు. అభ్యర్థులు, ఓటర్లు, ఏజెంట్లు ఎన్నికల నియమావళిని తప్పని సరిగా పాటించాలన్నారు. ఎన్నికల అధికారి ఉత్తర్వులు తూచతప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ నిర్వహించే అధికారులతో సహ ఏవరు పోలింగ్ కేంద్రాల్లోకి నీరు,ఇతర ద్రవపదార్థాలు తీసుకు వెళ్ళరాదని ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు, మొబైల్ ఫోన్, ఐప్యాడ్ ట్యాబ్‌ను, ఇతర ఎల్రక్టానిక్ వస్తువులకు పోలింగ్‌కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ముందస్తు చర్యలుగా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రజలు గుంపులుగా గుంపులుగా ఉండ రాదు. ఏవరైనా రెచ్చగొట్టె విధంగా వ్యాఖ్యాలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడడం చేయరాదని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసే ఎటువంటి పనులు చేయరాదు. ఏవరైనా పోలింగ్ బూత్‌ల లోపల ఫోటోలు, విడియోలు తీసినా ఎన్నికల నియమాలకు విరుద్దన్నారు. 61 పట్టభద్ర కేంద్రాలు, 30 ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టబందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ సిబ్బంది మోహరిస్తుందన్నారు. జిల్లాలో రూట్ మొబైల్, చెక్‌పోస్టులు, పికెటింగ్, సైకిల్లింగ్, స్పెషల్ సైక్లింగ్ పోలీస్, క్యూఆర్‌టి టీమ్స్ పోలింగ్ స్టేషన్ల వద్ద మొత్తం 590 మంది పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఉంటారన్నారు. పోలింగ్ కేం ద్రాలకు 100 మీటర్ల దూరంలో ఎలాంటి ప్రచారాలు, కదలికలు ఉండకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతియుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.



# ఉపాధ్యాయుల మనసుదోచేది ఎవరు ?

**ఉపాధ్యాయ వర్గాలలో పెరిగిన ఎం.వి. రామచంద్రారెడ్డి గ్రాఫ్**
**రెండవ స్థానం కోసం వంటేరు కత్తి మధ్య వార్ - త్రిముఖ పోటీలో ఎం.వి. ముందుంజ**

కర్నూలు, మార్చి 11 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో త్రిముఖ పోటీ నెలకొంది. ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, కత్తి నరసింహారెడ్డి, **ఎంవి రామచంద్రారెడ్డిలతో**పాటు మొత్తం 12 మంది అభ్యర్థులు తమ భవిష్య త్తును పరీక్షించుకోబోతున్నారు. గత శాసనమండలిలో మొదటి రెండవ స్థానాల్లో నిలిచిన కత్తి నరసింహారెడ్డి ఒంటేరు శ్రీనివాసులురెడ్డితో పాటు ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు **ఎం.వి.రామచంద్ర రెడ్డి** కూడా పోటాపోటీగా బరిలో నిలిచారు. ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి కత్తి నరసింహారెడ్డిల కంటే భిన్నంగా ఎంవి రామచంద్రారెడ్డి ప్రచారం నిర్వహిస్తూవచ్చారు అటు ప్రైవేటు ఇటు ప్రభుత్వ ఉపాధ్యాయులందరి మద్దతు కూడా గడుతూ బరిలో ఉన్న 12 మంది అభ్య ర్థులలో **యం.వి.** కి విజయం ఖాయమనే దిశగా మద్దతు కూడగట్టుకున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘాలతో పాటు 36 ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో **యం.వి.** కి ఎన్నికల ముందే వారు వన్ సైడ్ చేసేశారు. గత శాసనమండలి ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కత్తి నరసింహారెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని ఎస్.టి.యు రాష్ట్ర నాయకత్వం ఎన్నికల్లో కూడా కత్తి నరసింహారెడ్డి ద్వంద నైఖరి అవలంబించాడని ఆ సంఘంలో ఒక వర్గం పూర్తిగా కత్తి నరసింహారెడ్డికి వ్యతిరేకంగా పనిచేయడం కత్తికి చాలా మైనస్ అయింది. మరోకవైపు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి పైన కూడా అనేక ఆరోపణలు ఉన్నాయి మోడల్ స్కూల్ లో పనిచేసేటువంటి ఉపాధ్యాయులకు జీతాలు పెంచిస్తామని పర్మినెంట్ చేయిస్తామని ఇలా అనేక హామీల ఇచ్చి వారి నుంచి భారీగా డబ్బులు వసూలు చేశాడన్న ఆరోపణలు ఉన్నాయి. త్రిముఖ పోటీలో కత్తి నరసింహారెడ్డి గత తప్పిదాలతోనూ ఒంటేరు శ్రీనివాసులు రెడ్డిలు ఆరోపణలతో రేసులో **యం.వి.** కన్నా వెనుకబడిపోయారన్న వాదనలు నిండుగా ఉన్నాయి. అధికార గణంతోనూ అధికారపక్షంతోను మంచి సంబంధాలు ఉండి ఒక వ్యవస్థతో ఉన్నటువంటి **యం.వి.** లాంటి వారితో తమ సమస్యల పరిష్కారం అవుతుందని ఉపాధ్యాయ వర్గం మొత్తం భావిస్తోంది గతంలో **యం.వి.** చేసిన అనేక సామాజిక కార్యక్రమాలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘ నేతగా చేసిన అనేక మంచి పనులు ఆయనను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే విజయ శిఖరాలకు చేర్చే విధంగా ఉంది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో నెలకొన్న బోతున్న త్రిముఖ పోటీలో**యం.వి. రామచంద్రారెడ్డి** సులభంగా గట్టెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరికొద్ది గంటల్లో ప్రారంభం కానున్న ఎన్నికలు వారి భవిష్యత్తును దిశా నిర్దేశం చేయబోతున్నాయి.

# నోట ఇవ్వనిదే...ఓటు పడదు..!

**- ఉపాధ్యాయ ఓటర్లకు రూ.6 వేలు.. పట్టభద్ర ఓటర్లకు రూ.2 వేలు**

**నంద్యాల విద్య, మార్చి 11, ప్రభాతవార్త:** డబ్బుకు విలువ ఇస్తారా ఇవ్వరో మరికొద్ది రోజుల్లో తెలనుంది. రాష్ట్రంలో ఎన్నడు లేనివిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ధనం ఎరులై పారుతున్నట్లు సమాచారం. ఉపాధ్యాయ సంఘాలు తలోదారి కావడంతో ఏవరు గెలుస్తారోనన్న ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీలలో పలువురు రంగంలో ఉండడంతో ప్రభుత్వ ఉపాధ్యాయ ఓట్లు విడిపోతాయని ప్రైవేటు ఉపాధ్యాయుల ఓట్లు ఒకవర్గం వారు అధికంగా కొనుగోలు చేసినట్లు సమాచారం లభిస్తుంది. ఏదిఏమైనప్పటికి 13వ తేది పోలింగ్ రోజు పోల్ మేనేజ్‌మెంటు ఏవరుచేసుకోగలిగితే ఏవర్గం వారు ఓట్లు వేయించుకోగలిగితే వారే గెలుపుకు మార్గం సుమగం అవుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. కొంత మంది ప్రైవేట్ ఉపాధ్యాయులు రెండవ ఓటు వేయమని కోరుతున్నారు. ఈనెల 16వ తేదిన ఓట్ల లెక్కింపున తెలుస్తుంది



**ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓట్లు ఈనెల 13న జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఇవి సాధారణ ఎన్నికలు తలపించే విధంగా ప్రచారాలు సాగుతున్నాయి. ఉపాధ్యాయ సంఘాల్లో విభేదాలు సృష్టించి వారిలో ఒక్కొక్కరిని రంగంలోకి దించి అధికార పార్టీ అభ్యర్థి గెలుపునకు మార్గం సుముఖం చేసుకునేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు గెలుపుకోసం త్రీవంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించడం విశేషం.ఓటర్లకు గాలం వేశారు. నేతలు ఓటర్ల మనోగతం తెలుసుకొని నోటు ఇవ్వనిదే ఓటు పడదని అభ్యర్థులు గ్రహించారు. అనుకున్నదే తడువుగా ఓటరు స్లిప్పుతో పాటు ఉపాధ్యాయ ఓటర్లకు ఒక్కొక్కరికి రూ.6 వేలు చొప్పున, పట్టభద్రులకు రూ.2 వేలు చొప్పున పంపకాలు మొదలుపెట్టినట్లు సమాచారం. మధ్యవర్తులు, దళారులు పైసలు తీసుకొని ఉపాధ్యాయులకు ఇస్తామని ఇవ్వకపోవడం కూడ విశేషమే. ఇంతవరకు పట్టభద్రుల ఓట్లకు స్లిప్పులు కూడ పంచని వైనం. ఓటింగ్‌కు ఒక్కరోజే గడువు ఉండడంతో నేతలు ఒకవైపు ప్రచారాతో బిజిగా ఉండడం మరోవైపు డబ్బు పంపకాల్లో బిజిబిజిగా మారిపోయారు. ఓటర్లు ఓటును ఏటు వేస్తారోనని ఆటు అభ్యర్థుల్లో ఇటు నేతల్లో టెన్షన్‌మొదలైంది.**

# బనగానపల్లె టిడిపిలో రచ్చ కెక్కిన విభేదాలు ..

- మాజీ ఎంఎల్ఎ బీసీ తీరుపై అధిష్టానంకు పిర్యాదు చేస్తానన్న పోతిరెడ్డి
- అధిష్టానం పట్టించుకోకపోతే పార్టీ మార్పుపై నిర్ణయం
- మొదటి సారి బీసీపై బహిరంగ ఆరోపణలు చేసిన పోతిరెడ్డి

2లో



# శ్రీమఠంలో ఘనంగా శ్రీ సుయతీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు



**- జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన పీఠాధిపతి**
**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**మంత్రాలయం, మార్చి 11, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతులైన శ్రీ సయతీంద్రతీర్థుల 10వ సమారాధన వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఈ వేడుకలు జరుగనున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారి బృందావనాన్ని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మొదటి రోజు శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి నిత్యపూజలైన సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, ఊంజల్ సేవ, పల్లకిసేవ నిర్వహించారు. అనంతరరములరాముల పూజ నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా హరికథామృతసార పారాయణం చేశారు. శ్రీమఠం పురోహితులు, పండితులచేభక్తులకు ప్రవచనాలు అందించారు. స్వామివారిని చెక్క, వెండి, స్వర్ణ రథోత్సవాలపై ఉంచి అశేష భక్తుల మధ్య శ్రీమఠం ప్రాకారంలో ఊరేగించారు. ఈ వేడుకల్లో ఏపి నుండే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, కేరళ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి పాల్గొన్నారు.

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి
Dr. చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి (రూపాయి డాక్టర్)కు
మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యతా ఓటు వేసి వేయించి గెలిపించ ప్రార్థన.
ఉన్నత చదువులు ఇంగ్లాండ్‌లో... ప్రజాసేవ రాయలసీమలో...
కరోనా కష్టకాలంలో ప్రాణాన్ని ఫణంగా పెట్టి ఉపాధ్యాయులకు సేవ చేసిన సమాజ సేవకుడు.
ఉన్నత విద్యావంతుడు Dr. చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి
(రూపాయి డాక్టర్)ను గెలిపించుకుందాం.
ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం.
టీచర్లను కన్‌ఫ్యూజ్ చేయడానికి అనిల్ అనే ఇంకొక అభ్యర్థితో నామినేషన్ వేయించిన కుత్రదారులకు బుద్ధిచెప్పండి.
నమూనా బ్యాలెట్ పత్రం
క్రమ సంఖ్య | అభ్యర్థి పేరు | ప్రాధాన్యత ఓటు
1, 2, 3, 4
5 | Dr. చామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డి (రూపాయి డాక్టర్) Dr. Chamala Anil Venkata Prasad Reddy (Rupai Doctor) | 1 నంబర్ ఇక్కడ రాయాలి
6, 7, 8, 9, 10, NOTA

❖ పేరు ముందు Dr.
❖ పేరు తర్వాత రూపాయి డాక్టర్
❖ ఫోటోలో స్టెతస్కోప్
❖ సీరియల్ నెం. 5
ఈ 4 గుర్తులు ఉంటాయి.
పోలింగ్ తేది : 13-03-2023
ఉదయం : 8.00 గం॥ నుండి సా॥ 4.00 వరకు

# 'ఉపాధి రైతన్నకు ఊరటనిచ్చేదెన్నడు ..?

**తరువాయి..**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టిన దగ్గర నుండి ఈ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలన్న డిమాండ్ వ్యక్తమవుతూనే వుంది. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఉపాధిహామీ పనులకు చెందిన 60శాతం నిధులను వ్యవసాయానికి అనుసంధాని ంచి, రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆతర్వాత ఆదిశగా ఎటువంటి ప్రయత్నాలు జరగలేదని రైతులు వాపోతున్నారు. పైగా నీరు-చెట్టు పేరుతో తెలుగు తమ్ముళ్ల జేబులు నింపుకోవడానికి ఈ ఉపాధిహామీ పథకాన్ని వినియోగించుకున్నారన్న విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఉపాధి నిధులను పెద్ద ఎత్తున భవన నిర్మాణాలకు ఉపయోగిస్తుందే తప్ప రైతులకు అనుసంధానించాలన్న ఆలోచన చేయలేదు. అరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, సాగులో అమాంతం పెరుగుతున్న ఖర్చులు అన్నదాతలకు కోలుకోలేని విధంగా దెబ్బతీస్తున్నాయి. ప్రతి రోజు పెరిగే పెట్రోల్, డీజల్ ధరల కారణంగా ఎరువులు, విత్తనాలు, సేద్యపు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటు, అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉపాధిహామీ పనిని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే అన్నదాతలకు కొంతైనా ఉపశమనం కలిగే అవకాశం వుంది. వరినాట్లు, కలుపుతీత, విత్తు నాటడం, పంట కోతలు ఇలా సాగు దగ్గర నుండి పంట నూర్పిడి వరకు రైతులు ప్రతి ఎకరాకు రూ.15-20వేల వరకు ఖర్చయ్యే పరిస్థితులు వున్నాయి. అంతే కాకుండా ఖరీఫ్, రబీ సీజన్‌లకు సంభందించి కొన్ని సమయాల్లో ఉపాధి కూళీలు దొరక్క రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయానికి ఉపాధిహామీ అనుసంధానిస్తే ఈ ఖర్చుల మొత్తం అన్నదాతకు మిగిలి, ఆర్థికంగా చేయూత కలుగుతుందని రైతన్నలు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో అతి పెద్ద పథకంగాను, పేద ప్రజలకు అండగా నిలుస్తున్న పథకంగానూ ఉపాధి హామీ పథకం ప్రజల మన్ననలు పొందుతోంది. అయితే ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమకు నచ్చిన పనుల కోసం నిధులు మళ్లిస్తూ సొమ్ము చేసుకుంటున్నాయి. దీంతో రైతుల ఆశలు అడిఆశలు అవుతూనే వున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన చర్యలు చేపట్టి ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులను అదుకోవాలని వారు కోరుతున్నారు.

# గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండ చూస్తాం

**- సర్పంచ్ చలవాది రంగమ్మ**

**హొళగుంద, మార్చి 11, ప్రభాతవార్త :** మేజర్ గ్రామ పంచాయతీ హొళగుందలో నీటి ఎద్దడి తలెత్తకుండ చూస్తామని గ్రామ సర్పంచ్ చలవాది రంగమ్మ, ఉపసర్పంచ్ మీనాక్షమ్మ, పంచా యతీ కార్యదర్శి రాజశేఖర గౌడ్‌లు అన్నారు. శనివారం గ్రామంలో 10హెచ్‌పి, 20హెచ్‌పి మోటర్ కాలిపో వడంతో మరమత్తులు



చేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదరి ్శ రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఏ కాలనీలో కూడా నీటిఎద్దడి లేకుండా మరియు వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు మోటర్లు, పైప్‌లైన్లు, లీకేజీలు మరమత్తులు చేయిస్తున్నామన్నారు. అదేవిధంగా గ్రామస్తులు కూడా నీటిని పొదుపుగా వాడుకుని ఇతరులకు నీరు అందేలా సహకరించాలని కోరారు. కాలనీల్లో ఐదురోజులకోసారి నీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కావున గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, వాటర్‌మెన్‌లు గోపాల్, యల్లప్ప, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'బనగానపల్లె టిడిపిలో రచ్చ కెక్కిన విభేదాలు ..'

**కొలిమిగుండ్ల, మార్చి 11, ప్రభాతవార్త :**

బనగానపల్లె తెలుగుదేశం పార్టీలో గత కొద్ది రోజులుగా విబేధాలు రచ్చకెక్కాయి. ఇటీవల వారం రోజుల క్రితం టిడిపి ముస్లిం మైనారటీ విభాగం రాష్ట్ర నేత అత్తార్ జావీద్‌హుస్సేన్ మాజీ ఎమ్మెల్యే బీసీ తీరును నిరసిస్తూ ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైసీపీలో చేరారు. తాజాగా శనివారం టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, బీసీ సమీప బంధువు పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి కొలిమిగుండ్లలో బీసీ జనార్ధనరెడ్డి తీరును విమర్శించడం చర్చనీయాంశంగా మారింది. గత కొంత కాలంగా బీసీ జనార్ధనరెడ్డికి దూరంగా వున్న పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి, మాజీ ఎమ్మెల్యే బీసీ తీరుపై విమర్శలు చేశారు. తాను తెలుగుదేశం పార్టీలోనే వున్నా నన్ను ఏమాత్రం సంప్రదించకుండా నా సొంత గ్రామం బెలుంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి బీసీ జనార్ధనరెడ్డి నన్ను అవమానించారని అయినా పార్టీ కోసం సైలెంటుగా వున్నానన్నారు. డిసెంబరు-19న కొలిమిగుండ్లలో మా తండ్రి పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి సేవా సమితి కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే, ఆకార్యక్రమానికి ఎవ్వరూ రాకుండా మాజీ ఎమ్మెల్యే బీసీ అడ్డుకున్నారని విమర్శించారు. టిడిపి అనేక కార్యక్రమాలు చేసినా నన్ను పిలవలేదని, చివరికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాకుటుంబ సభ్యుల ఓట్లు వేయాలని కూడా ఎవ్వరూ స ంప్రదించలేదని వాపోయారు. త్వరలోనే యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసి అన్ని విషయాలు చెబుతానని, అనంతరం తెదేపా అధి నాయకుడు చంద్రబాబును కలిసి బీసీ తీరుపై పిర్యాదు చేస్తానన్నారు. అధిష్టానం స్పందించకపోతే పార్టీ మారే విషయంపై నిర్ణయం తీసుకుంటానని పోతిరెడ్డి వెంకటసుబ్బారెడి ్డ పెర్కొన్నారు. ఇటీవల బనగానపల్లె నియోజకవర్గంలో వరుసగా కార్యకర్తలు వైసీపీలోకి క్యూ కడుతూ వుండడం టిడిపి శ్రేణులను కలవరపెడుతోంది. మరోవైపు పార్టీ మారిన వారు, వైసీపీ నాయకులు బీసీపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే బీసీ మాత్రం ఈ పరిణామాలను ఏమాత్రం పట్టించుకోకుండా, మారుతున్న రాజకీయ పరిస్థితులను నిశితంగా గమనిస్తూ తన పని తాను చేసుకొని పోతుండడం గమనార్హం. బీసీ జనార్ధనరెడ్డి మౌన వ్యూహం వెనుక కారణం ఎమైవుంటుందా అన్న చర్చ సైతం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. వాస్తవానికి గతంలో వైసీపీ శ్రేణులు ఎక్కడైనా విమర్శలు చేస్తే మీరు ఒక్కటంటే, నేను రెండు అంటాను అని విరుచుకుపడే బీసీ జనార్ధనరెడ్డి ఇటీవల కొద్ది రోజులుగా విమర్శల దాడి తగ్గించడం కూడా చర్చనీయాంశంగా మారింది.

# కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

**హాలహర్వి, మార్చి 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్విలో కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హాలహర్వి గ్రామానికి చెందిన శ్రావణి(28)అనే మహిళ గత ఏడాది నుండి కడుపునొప్పితో భాదపడుతుందని తెలిపారు. ఎంత చికిత్స చేయించుకున్నా కడుపునొప్పి తగ్గలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది కడుపునొప్పి తాళలేక శనివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే బళ్లారి ఓపిడి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు వున్నారు. తల్లి చనిపోవడంతో పిల్లలు, కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. భర్త రాజశేఖర్, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

# నోవి హైస్కూల్‌లో సరస్వతీ పూజ



**తుగ్గలి, మార్చి 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని నోవి హైస్కూల్‌లో విద్యార్థులకు పరీక్షలకు ముందు ప్రతి ఏడాది జరిపించే సరస్వతీ పూజను ఆ పాఠశాల కరస్పాండెంట్ గుర్రాల వెంకటరెడ్డి సమక్షంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర ఆద్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ సరస్వతి పూజను వేదమంత్రాలతో ప్రధాన అర్చకుడు శాస్త్రోక్తంగా విద్యార్థిని, విద్యార్థులచే పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు విద్యవలన విజ్ఞానం పెరగడమే కాకుండ సమాజానికి మేలు కలుగుతుందని కావున ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేక ఏర్పాట్లు..

**- 29పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**

**- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ వెల్లడి**



**ఆదోని, మార్చి 11, ప్రభాతవార్త :** ఆదోని డివిజన్‌లోని 9మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆదోని సబ్ కలెక్టర్, డివిజన్ ఎన్నికల నోడల్ అధికారి అభిషేక్ కుమార్ తెలిపారు. శనివారం ఎన్నికల రిసెప్షన్ సెంటర్‌లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఆదోని డివిజన్‌లో 9మండలాల్లో ఎమె ్మల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రుల నియోజకవర్గం, ఉపాధ్యాయ నియోజకవర్గం స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికలకు గాను అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ శాంతియుతంగా జరిగేలా అందరు సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎమె ్మల్సీ స్థానానికి పోలింగ్ కోసం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఒక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఆదోని నియోజకవర్గంతో పాటు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మూడు మండలాలు, మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలాలకు చెందిన ఎంపిటిసి సభ్యులు, జడ్పిటిసి సభ్యులు, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలకు చెందిన కౌన్సిలర్లు, ఆదోని, ఎమ్మిగనూరు ఎమ్మెల్యేలు, కర్నూలు ఎంపి, ఎక్స్ అఫిషియో సభ్యులుగా మొత్తం 259మంది ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. అలాగే 9మండలాల్లో 17,341మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని మీరు ఓటు హక్కు వినియోగించుకోవడానికి 9మండలాల్లో 19పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇందులో ఆదోనిలో 6, గోనెగండ్లలో 2, ఎమ్మిగనూరులో 5, హొళగుందలో 1పోలింగ్ బూత్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 1261మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని వీరు ఓటు హక్కు వినియోగించుకోవడం 9మండలాల్లో 9పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక జోన్‌గా ఒక రూట్‌గా 9మండలాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి గోవింద్ సింగ్, తహశీల్దార్ లోక్ష్మీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సీనియర్ నాయకుడు ఈరన్న యాదవ్‌ను పరామర్శించిన నాయకులు



**ఆదోని రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఈరన్న యాదవ్‌ను తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, జిల్లా ఉపాధ్య క్షులు దేవేంద్రప్పలు పరామర్శించారు. శనివారం ఉదయం నెట్టెకల్ నుండి ఆదోనికి వస్తున్న సమయంలో ఈరన్న యాదవ్‌కి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది. విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డెమాన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, ఎండి హుసేన్, సాదిక్ వలి, మాజీ సర్పంచ్ వీరేష్, కృష్ణ, భారత్, గర్జప్ప, కన్నె జగదీష్, నాయకులు వున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**హాలహర్వి, మార్చి 11, ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిడిఓ ఆంటోని, తహశీల్దార్ మల్లికార్జునలు అన్నారు. శనివారం మండల పరిధిలోని చింతకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో వారు మద్యాహ్న భోజనం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని విద్యార్థులు ఎంపిడిఓ, తహశీల్దార్ ముందు వాపోయారు. పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద మద్యాహ్న భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వంటగది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మద్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. భోజనం కలుషితం కాకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. పాఠశాలలో హాజరు శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పది పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సద్దాం హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులున్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- పదవ తరగతి విద్యార్థుల ఫేరవల్ పార్టీలో ఏఎస్‌డబ్ల్యుఓ బాబు**



**పత్తికొండ, మార్చి 11, ప్రభాతవార్త :** సాంఘీక సంక్షేమ శాఖ అతిథిగృహంలో చదువుతున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఏఎస్‌డబ్ల్యుఓ బాబు, ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ భాషా, జాకీర్ భాషలు ఆకాంక్షించారు. శనివారం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్, సాంఘీక సంక్షేమ వసతి గృహం నందు 10వ తరగతి విద్యార్థులు ఫేరవల్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఎస్‌డబ్ల్యుఓ బాబు, హెచ్‌ఎం ఉస్మాన్ భాషా, జాకీర్ భాషలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదవులు చదివి మంచి ప్రయోజకులు కావాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండ చదువుకే కేటాయించాల్సి న అవసరం ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో దూదేకొండ రమేష్, పవన్, వెంకటరాముడు, నాగరాజు, భవాణి, ఉపాధ్యాయులు ప్రసాద్, జగన్నాథం, మౌలెస్, విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలానుగున వసతి గృహాల నిర్వాహకులకు నోటీసులు



**దేవనకొండ, మార్చి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో వలస వెళ్లిన తల్లిదండ్రుల కుటుంబాల పిల్లల చదువులు మద్యలో ఆపేయకూడదనే మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వ కాలానుగున వసతి గృహాన్ని ఏర్పాటు చేసిందని అయితే శనివారం సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ వేణుగోపాల్ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా నిర్వాహకులు లేకపోవడంతో ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తామని వారంలోగా సరైన సమాధానం ఇవ్వకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులతో పాటు సబ్జెక్టు టీచర్స్ కూడా స్టడీఅవర్స్‌కు హాజరు కావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే కస్తూరి బా గాంధీ పాఠశాలలో విద్యార్థినీలకు అందించిన అల్పాహారాన్ని చూడగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. పదవ తరగతి పిల్లల రివిజన్ టెస్ట్ సమాధాన పత్రాల మూల్యాంకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ సునీత, ప్లానింగ్ కోఆర్డినేటర్ మారుతి, జడ్పి హైస్కూల్ హెచ్‌ఎం సుభాషిణి, కస్తూరిబా ప్రిన్సిపల్ హరితలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి జ్ఞాపకార్థం రెండో ఏడాది చలివేంద్రం

**హొళగుంద, మార్చి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామంలో ఉపాధ్యాయుడు బీరప్ప జ్ఞాపకార్థం రెండో ఏడాది తనయుడు బసవ హొళగుంద బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బసవ మాట్లాడుతూ ఎంతో మంది ప్రయాణికులు, విద్యార్థులు వేసవిలో నీటి కోసం ఇబ్బందులు పడుతుంటారని వారి సౌకర్యార్థం తమ తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు, విద్యార్థులు, గ్రామస్తులు నీటి దాహార్తిని తీర్చుకునేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభపరిణామమని పలువురు పేర్కొన్నారు. అలాగే యువకులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈసా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్, మాదాసి-మాదారి కురువ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్, భారత్ స్వచ్ఛంధ సంస్థ యూత్ అసోసియేషన్ నాయకుడు రవికాంత్, కనకశ్రీ యూత్ నాయకులు బసవరాజు, ఎస్‌కె గిరి, పెద్దహ్యాట మల్లయ్య, మంజు, గిడ్డయ్య, టిఎన్‌ఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జున, చిన్నహ్యాట అంజిని, మోయిన్, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, తాలుక నాయకులు, మండల నాయకులు, ప్రజప్రతినిధులు పాల్గొన్నారు.



# నరసింహారెడ్డి మృతి భాదాకరం



**ఆదోని రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :** బసాపురం నరసింహారెడ్డి మృతి భాదాకరమని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బసాపురం రామస్వామిలు అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త బసాపురం శ్రీకాంత్‌రెడ్డి పెదనాన్న ఏసి నరసింహారెడ్డి(90) అనారోగ్యంతో మృతిచెందడంతో తెదేపా నాయకులు శనివారం ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ మంచి మనిషిని కోల్పోవడం చాలా భాదగా ఉందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చూకూరాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బసాపురం రామస్వామి, టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డెమాన్ గోపాల్, శివయ్యస్వామిలు తదితరులు నరసింహారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య



**హాలహర్వి, మార్చి 11, ప్రభాతవార్త :** జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన హాలహర్విలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రమైన హాలహర్వి గ్రామానికి చెందిన సరస్వతి(33)అనే మహిళ గత సంవత్సరం నుంచి గర్భకోశ వ్యాధితో భాదపడుతుందని గర్భకోశ వ్యాధి వల్ల తీవ్ర రక్తస్రావం కావడంతో ఏడాది నుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతునప్పటికీ వ్యాధి నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది శనివారం మద్యాహ్నం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం బళ్లారికి తరలించారు. కోలుకోలేక సరస్వతి మృతిచెందింది. మృతురాలికి ముగ్గురు పిల్లలున్నారు. కుటుంబానికి పెద్దదిక్కు అయిన సరస్వతి మృతిచెందడంతో బంధువులు బోరున విలపించారు. భర్త నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ గిడ్డయ్య తెలిపారు.

# నేడు కరివేములకు మంత్రి జయరాం రాక

**దేవనకొండ, మార్చి 11, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కరివేముల గ్రామానికి చెందిన వైసిపి తెలుగు శ్రీనివాసులు కుమారుడి వివాహానికి నేడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు హాజరవుతున్నట్లు జడ్‌పిటిసి రామకృష్ణ, వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జునలు శనివారం తెలిపారు. కావున మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బళ్లూరులో లోపించిన పారిశుద్ధ్యం

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**హాలహర్వి, మార్చి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బళ్లారు గ్రామంలో పారిశుద్ధ ్య లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్డుపై మురికినీరు ప్రవహిస్తుండడంతో రోడ్లన్నీ బురదమయంగా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్లపై తిరగాలన్నా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికినీరు రోడ్లపై నిల్వ ఉంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్య లోపం వల్ల దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా తదితర విష జ్వరాలో ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య లోపం వల్ల రాత్రిపూట విపరీతమైన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ ్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 7పోలింగ్ బూత్‌లు ఏర్పాటు

**ఆదోని,మార్చి 11,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల,ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల కోసం ఆదోని నియోజకవర్గంలో 7పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్‌రెడ్డి,ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీలు తెలిపారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో 6103 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని అలాగే 513 మంది ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఉన్నారని వివరించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్ కోసం పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 3,నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో 3పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికలకు గాను ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి మున్సిపల్ హైస్కూల్‌లో ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. పట్టభద్రుల ఓటర్లకు ఉపాధ్యాయుల నియోజకవర్గం ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటరు స్లిప్పులను విఆర్‌ఓల ద్వారా బిఎల్‌ఓల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు వారు వివరించారు. సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ నుంచే ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఓటర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## పోలింగ్‌కు సర్వం సిద్ధం

**నందికొట్కూరు,మార్చి 11,ప్రభాతవార్త:** ఈ నెల 13న జరిగే పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నియోజకవర్గంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలో గ్రాడ్యూయేట్స్ 7723 మంది, టీచర్స్ 519 మంది తమ ఓటు హాక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో మహిళా గ్రాడ్యూయేట్స్ 2041,పురుషులు గ్రాడ్యూయేట్స్ 5681 మంది కాగా, మహిళా టీచర్స్ 162, పురుషులు 357 మంది ఓటర్లు ఉన్నారు. మండలాల వారిగా నందికొట్కూరు గ్రాడ్యూయేట్స్ 2789, టీచర్స్ 278, పగిడ్యాల మండలం గ్రాడ్యూయేట్స్ 1256, టీచర్స్ 77, జూపాడుబంగ్లా మండలం గ్రాడ్యూయేట్స్ 945, టీచర్స్ 48, కొత్తపల్లి మండలం గ్రాడ్యూయేట్స్ 830, టీచర్స్ 42, మిడుతూరు మండలం గ్రాడ్యూయేట్స్ 952, టీచర్స్ 38, పాములపాడు మండలం గ్రాడ్యూయేట్స్ 951, టీచర్స్ 36, ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేయనున్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**మంత్రాలయం,మార్చి 11,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో ఎంఎల్‌సి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశిల్దార్ చంద్రశేఖర్ శనివారంవిలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరిగే ఎంఎల్‌సి ఎన్నికలలో మొత్తం 643 మంది పట్టభద్రులు,26 మంది ఉపాధ్యా యులు ఎంఎల్‌సి ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఇందుకోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టభద్రులకు,ఉపాధ్యాయులకు వేరువేరుగా పోలింగ్ కేంంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందన్నారు.ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి11,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా)శనివారంనాడు శ్రీలాస్య ఫైన్ ఆర్ట్స్ అకాడమి,బెంగుళూరు వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ నృత్య కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వినాయకకౌత్వం, కామాక్షిస్తుతి,ఓం నమ: శివాయ తదితర గీతాలకు డా.ఎ.మాల్యదా ఆనంధ్,కనకలత,ఎ.తేజశ్విని తదితరులు నృత్యప్రదర్శన చేసారు.కాగా ఇ.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాగా శ్రీసా ్వమిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## అంతర్రాష్ట్ర నేరస్తులపై ప్రత్యేక నిఘా : సిఐ శ్రీనివాసులు



**మంత్రాలయం,మార్చి 11,ప్రభాతవార్త:** అంతర్రాష్ట్ర నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు మంత్రాలయం సిఐ శ్రీనావా సులు అన్నారు.శనివారం కర్ణాటకలోని రాయచూరులో జరిగిన బార్డర్ సమావే శంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాన్ బెయిలబుల్ వారెంట్ ్స,అంతర్రాష్ట నేరస్తుల వివరాలుకర్ణాటక మద్యం రవాణాపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతినిత్యం మాధవరం అంతర్రాష్ట చెక్‌పోస్ట్,మంత్రాలయం పరిధిలో గట్టి నిఘాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక,ఏపి మూడు రాష్ట్రాల సరిహద్దులు ఉండడంతో మూడు రాష్ట్రాల సమాచారాన్ని ఒకరికొకరు తెలియజేసినట్లు తెలిపారు.పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## అనాథ వృద్ధులకు, పిల్లలకు చేయూత



**నందా ్యల, మార్చి 11, ప్రభాతవార్త:** స్నేహితుల సహకారంతో నిరాశ్రయులు, నిరాశ్రయులైన వృద్ధులకు, అనాథలైన పిల్లలకు తమవంతు సహకారం అందిస్తామని ఫ్రెండ్స్ ఫర్ సేవా సంస్థ అధ్యక్షులు ఫణిద్ర పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని సాయి ఈశ్వర్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ్రమాన్ని ప్రారంభించారు. సే ్నహితుల సహకారంతో ఈసంస్థను అభివృద్ది చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలను ఆశ్రమంలో చేర్చేందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఆశ్రమంలో కేక్ కట్‌చేసి వేడుకలను ప్రారంభించారు. బాపూజీనాయక్, ఆనంద్‌గురుజీ, రఘురాం అధ్వర్యంలో నిర్వహించారు. పిల్లల విద్యాభివృద్ధి కోసం వారి భవిష్యత్తుకు బాటలు వేస్తామని పేర్కొన్నారు. రక్తదాన ప్రేరకుడు, నేత్రదాన వారధి అయిన బాపూజీనాయక్ మాట్లాడుతూ అనాధవృద్ధులు, నిరాశ్రయులైన చిన్నారులను ఆదరించేందుకరరే ఈసొసైటిని ఏర్పాటుచేశామని తెలిపారు. భవిష్యత్తులో ఆశ్రమం మరింత అభివృద్ధికి అందరి సహకారం చేయూత నివ్వాలని కోరారు. కార్యక్రమంలో సూర్యతేజ, హార్ష, భవ్య, విష్ణు, గాయిత్రీ, యశ్వంత్, ప్రభాకర్, దేవి భ్రమరాంభ తదితరులు పాల్గొన్నారు.

## కొంగని లక్ష్మమ్మ మృతికి సంతాపం తెలిపిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్,మార్చి11,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం కొండపేటకు చెందిన కొంగని చిన్నన్న సతీమణి కొంగని లక్ష్మమ్మ(46) శనివారం అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి లక్ష్మమ్మ భతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంట సభు ్యలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార ్యక్రమంలో నుశి విష్ణువర్ధన్‌రెడ్డి,మద్దయ్య,విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## రైతులు ఇష్టానుసారంగా ఎరువులను వాడరాదు

### - సేంద్రియ ఎరువులను వాడి పంటల దిగుబడిని పెంచుకోవాలి



**మిడుతూరు, మార్చి11, ప్రభాతవార్త ;** రైతులు ఇష్టానుసారంగా ఎరువులను వాడరాదని,సేంద్రియ ఎరువులను వాడి పంటల దిగుబడిని పెంచుకోవాలని కిసాన్ అగ్రిమాల్ మరియు నేషనల్ ఫర్టిలైజర్స్ కంపెనీల ప్రతినిధులు సూచించారు. ఈ మేరకు శనివారం కిసాన్ అగ్రిమాల్ ప్రయివేట్ లిమిటెడ్ మరియు నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారు మిడుతూరు గ్రామంలో రైతులకు అవగాన సదస్సు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి 150 మంది రైతులు హాజరయ్యారు. కిసాన్ అగ్రిమాల్ మరియు నేషనల్ ఫర్టిలైజర్స్ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ మితిమీరినటువంటి కెమికల్ ఫర్టిలైజర్స్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. అలాగే సేంద్రియ కర్బణం లభించేటువంటి ఎరువుల వాడకం అలవాటు చేసుకోవాలని, లేదంటే నేల ఆరోగ్యం పాడవుతుందన్ననరు. అలాగే నేలలో ఉన్న పోషకాలను తిరిగి వినియోగంలోకి తెచ్చేటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసుకుని నేలకి సరైన సమయంలో అందించాలన్నారు. భూసార పరీక్షలు చేయించుకుని వచ్చిన రిపోర్టుకి అనుగుణంగా సూచించిన మోతాదులో మాత్రమే ఎన్‌పీకే ఎరువులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ కాతా రమేష్‌రెడ్డి, నేషనల్ ఫర్టిలైజర్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ వంశీకృష్ణ, కిసాన్ అగ్రిమాల్ సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులను నులిపురుగుల నుండి కాపాడుకోండి



**కోవెలకుంట్ల,మార్చి 11ప్రభాతవార్త :** విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను అందించి నులిపురుగు నుండి కాపాడుకోవాలని యంపిడిఓ మహమ్మద్‌దౌలా కోరారు. శుక్రవారము మండల పరిషత్ కార్యాలయంలో వైద్య అరోగ్య శాఖ తరుపున డాక్టరు జి.అశోక్‌తో కలిసి నులిపురుగుల విద్యార్థులు పడు అవస్థను గురించి అవగాహణ సదస్సు నిర్వహించారు. ఇందులో డాక్టరు విద్యాసాగరు, యంపిడిఓ మహమ్మద్‌దౌలా, ఈఓపిర్డి రాదిక, యంఈఓ తిమ్మారెడ్డి,సూపరువేజర్లు మునిస్వామి, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరము నులిపురుగుల మాత్రలను అవావర్కర్లకు పంపినీ చేశారు.

## రంగ రాజు పేటలో బంగారు చోరీ : రూ 2.40లక్షలు



**కోవెలకుంట్ల,మార్చి 11,ప్రభాతవార్త :** పట్టణంలోని రంగరాజు పేటలో దుండగులు బీరు పగులగొట్ల చోరీ చేశారని యస్‌ఐ వెంకటరెడ్డి చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోని రంగరాజు పేటలోని ఏరాసు వెంకటరఘునాదరెడ్డి తన పనుల నిమిత్తము ఈ నెల 8 వ తేదిన కుటుంబముతో సహా కర్నూలుకు వెళ్లడము జరిగిందని చెప్పారు. అయితే 10వ తేదిన అంటుశుక్రవారము మద్యహ్నము పనిమనిషి ఇంటి తులుపు తీసి లోకి వెళ్లగా అప్పటికే బీరువా తాళ్లము పగులగొట్ల ఉండటము గమని వెంటనే ఇంటి యజమానికి సమచారము ఇవ్వముతో శనివారము ఉదయం అయన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఈ చోరీలో 62.5 గ్రామల బంగారు దుండగులు ఎత్తినట్లు చెప్పారు. అందులో 15 గ్రాముల బంగారు కాసులు దండ , బంగారు చంద్వాల కమ్మలు 10గ్రాములు నల్లపూసలదండ, 20గ్రాములు గాజులు, 7.5గ్రాముల, బంగారు పగడాలు ఉన్నాయని చెప్పారు.వీటిని విలువ రూ 2.40లక్షలు ఉంటుందని యస్‌ఐ చెప్పారు.

## 13న కోడుమూరుకు శ్రీశ్రీశ్రీ బసవ భూషణ ప్రభు తాతార్యుల స్వాములు రాక

**కోడుమూరు,మార్చి 11, ప్రభాతవార్త :** శ్రీమద్ గిరిరాజ సూర్య సింహాధీశ్వర శ్రీశ్రీశ్రీ 1008వ జగద్గురు డా.చెన్న సిద్దరామ పండితారాధ్య భగవత్ స్వరూపులు శ్రీశైలం పీఠం గురువుల దివ్య ఆశీస్సులు మరియు మార్గదర్శన కోసం ఏటా ఉగాది పండుగను పురస్కరించుకొని మఠం భక్తులు శ్రీశైలంకు పాదయాత్రను నిర్వహిస్తు వస్తూన్నారు. గత 12 సంవత్స రాల నుంచి శ్రీశైలం భ్రమరాంభ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఉత్స వ విగ్రహాలతో పల్లకి సేవతో శ్రీశైలంకు పాదయాత్రను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగమే ఈనెల 13వ తేదిన శ్రీ బసవ భూషణ ప్రభుతాతార్యుల స్వామి వారి ఆధ్వర్యంలో బృహత్తర పాదయాత్ర నిర్వహిస్తూ కోడుమూరుకు రానున్నారు. ఆ స్వామి రాక సందర్భంగా కోడుమూరులోని వీరశైవ లింగాయతి కుల సంఘాల వారు పాదయాత్ర ద్వారా వస్తున్న స్వాములకు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారీగా వీరశైవ లింగాయుతులు పాల్గొనాలని ఆ సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు. ముందుగా స్థానిక శివాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా ప్రదర క్షిన నిర్వహిస్తూ శివ స్వాములకు ఘన స్వాగతం పలికే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బళ్లారి జిల్లా సండూరు గ్రామం నుంచి శ్రీ పరమపూజ్య పండితారాధ్య కుమార మహాస్వాములు వారి ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంభికా,మల్లికార్జున స్వామి వారి ఉత్స వ విగ్రహాలతో వందలాది మంది భక్తులతో 121 అడుగుల ధ్వజ వస్త్రంతో పాదయాత్ర చేసుకుంటూ ఇక్కడకు వస్తున్నారు. ఇక్కడకు వచ్చే భక్తులకు స్థానిక వీరైశైవ లింగాయతి సంఘం సభ్యులు ఎస్.జి శంకర్‌బాబు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆ సంఘం సభ్యులు ఎస్.జి దామోదర్ తెలిపారు.

## 28మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

**గోనెగండ్ల మార్చి 11 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలంలోని 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోదన చేస్తున్న 28 మంది ఉపాధ్యాయులకు డీఈవో రంగారెడ్డి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు ఎంఈవో వినోద్‌కుమార్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ పలు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందజేసిన బైజూస్ ట్యాబ్‌లో ఉపాధ్యాయుడి సెల్ ఫోన్‌నెంబర్ కనెక్ట్ కాక పోవడంతో వారి అజాగ్రత్తగా బావించి ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.గోనెగండ్లలోని ఉన్నత పాఠశాలలో నలుగుకిరి హెచ్ కైరవాడి,వేముగోడు,ఎర్రబాడు,కులుమాల తదితర గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నోటీసులు శనివారం ఇచ్చారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులతో ఉత్తర్ణతశాధించాలి

**పగిడ్యాల, మార్చి 11, ప్రభాతవార్త :** విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణతసాధించాలనీ మండల విద్యాశాఖాధికారి సుభాన్ అన్నారు. పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట జెడ్పీఉన్నత పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తైమూరుభాష అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి సుభాన్ మాట్లాడుతూ 25రోజులు మాత్రమే పరీక్షలుఉనా ్నయనీ కావున సమయాని ్న వృధాచేయకుండా చక్కగా చదువుకోని మంచి మార్కులతో ఉత్తీరణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలనీ మండల విద్యాశాఖాధికారి సుభాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధా ్యయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రాతకోట ఎంపిపి పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖాధికారి సుభాన్ : మండలంలోని పడమర ప్రాతకోట లోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి సుభాన్ పరిశీలించారు. విద్యార్థులచేత పాఠాలు చదివించారు. విద్యార్థుల పఠణా శక్తిపై అరాతీశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల డబ్బుల పంపకాల పై ప్రైవేట్ ఉపాధ్యాయుల్లో ఉత్సాహం..

### గ్రాడ్యుయేట్ ఓటర్లలో ఆందోళన

**బేతంచెర్ల,మార్చి11,ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఉపాధ్యాయ ఓటర్లను,గ్రాడ్యుయేట్ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు చివరి ఘట్టానికి తెరలేపి ప్రైవేట్ ఉపాధ్యాయులకు రూ.5వేలు నుంచి రూ.7వేల వరకు ఒక ఓటు చొప్పున డబ్బులు అప్పజెబుతుండగా గ్రాడ్యుయేట్ ఓటర్లను పట్టించుకోకపోవడంతో పలువురు నిరుద్యోగ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో 67 ప్రైవేట్ ఉపాధ్యాయుల ఓట్లు,2060 గ్రాడ్యుయేట్ ఓట్లు ఉన్నాయి.అయితే ప్రచారం మొదలైనప్పటి నుండి ప్రైవేట్ ఉపాధ్యాయుల కన్నా గ్రాడ్యుయేట్ ఓటర్లను వెతికి పట్టుకోవడంలోనే రాజకీయ పార్టీలు అత్యుత్సాహం చూపినట్లు కనిపించింది.అయితే చివరి ఘట్టానికి వచ్చేసరికి అంతో ఇంతో ఉపాధి పొందుతున ్న ప్రైవేట్ టీచర్లకు రాజకీయ పార్టీలన్ని ఓటుకు రూ.5వేల నుండి రూ.7వేల వరకు పార్టీలు అప్పజెబుతుండడంతో ప్రైవేట్ ఉపాధ్యాయులలో ఆనందం వెల్లువిరుస్తుంది.పట్టభద్రుల ఓటర్లలో పలువురు నిరుద్యోగులుగా ఎలాంటి ఉపాధిలేక ఇబ్బందులు పడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం ఉద్యోగ దరఖాస్తులకైనా రాజకీయ పార్టీలు డబ్బు అప్పజెబుతాయని ఎదురుచూసినా ఇప్పటి వరకు అన్ని పార్టీలు మొండి చేయి చూపడంతో గ్రాడ్యుయేట్ ఓటర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా విద్యావంతులు,విజ్ఞులైన ప్రైవేట్ ఉపాధ్యాయులు,పట్టభద్రులు సైతం ఎన్నికల తాయిలాల కోసం వేచి చూడడం కొంతమేరకు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించడమేనని ప్రతిఒక్కరు సరైన నాయకులను ఎన్నుకునేందుకు ప్రైవేట్ ఉపాధ్యాయులు,గ్రాడ్యుయేట్ ఓటర్లు 13వ తేదిన వారి విజ్ఞతను చూపి సాధారణ ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

## జాతీయ డీ వార్మింగ్ డేను విజయవంతం చేయాలి



**సిబెళగల్,మార్చి11,ప్రభాతవార్త:** ఈనెల 14వ తేదిన జాతీయ డీ వార్మింగ్ డేను అన్ని ప్రభుత్వ,ప్రైవేట్,అంగన్‌వాడీ కేంద్రాలల్లో నిర్వహించి విజయవంతం చేయాలని ఈవోపీఆర్డీ సందీప్ అన్నారు.శనివారం ఈవోఆర్డీ సందీప్ అధ్యక్షతన,డాక్టర్ సునీత ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనంలో 14న నిర్వహించే జాతీయ డీ వార్మింగ్ డే పై అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు,ఎంఈవో,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం అల్బెండజోల్ మాత్రలను పాఠశాలలోని,అంగన్‌వాడీ కే ంద్రాలకు వచ్చే పిల్లలకు అందించాలని వారు సూచించారు.అల్బెండజోల్ మాత్రలు 1-9సంవత్స రాల పిల్లలకు రక్తహీనత,పోషకాహార లోపాలను నివారించడానికి మరియు ఆకలిని మెరుగుపరచడానికి వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.వీటిని ఆయా అధికారులు వారి పరిధిలోని పిల్లలకు అందేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మావతి,మల్లేశ్వరి,డాక్టర్ సునీత,మండల విద్యాధికారి జ్యోతి,స్కూల్ హెచ్‌ఎంలు,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పాడుదాం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య




**ఓర్వకల్, మార్చి11, ప్రభాతవార్త ;** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ జిల్లా కార్యదరి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల మహాసభ పి.దస్తగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనను సాగిస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వమిచ్చే రూ.1.80 లక్షలు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఇల్లు కావాలని అడిగితే గృహ నిర్బందాలు, అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను నొక్కి, పోలీసుల సహకారంతో రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గ్యాస , పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విడుస్తున్ననరన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎన్.రసూల్ కేంద్రం ఏదైనా ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే వైసీపీ ప్రభుత్వం మద్దతు తెలిపి వాటిని రాష్ట్రంలో తక్షణమే అమలు చేస్తున్నాడని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసి, జగన్న కాలనీ గృహాలకు రూ.5 లక్షలు కేటాయించి ఇసుక, సిమెంట్, కంకరలను ఉచితంగా ప్రభుత్వమే అందించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు కె.జగన్నాథం, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.శరత్‌కుమార్, ఏఐటీయూసీ నాయకులు ఈశ్వర్, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నాయకులు సుధాకర్, శ్రీనివాసులు, స్వాములు, మల్లికార్జున, బాషా తదితరులు పాల్గొన్నారు.

## యాగంటిలో ప్రత్యేక పూజలు చేసిన చల్లా శ్రీలక్ష్మి



**అవుకు,మార్చి11,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు స్వర్గీయ చల్లా భగీరథరెడ్డి సతీమణి,అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి శనివారం బనగానపల్లె మండల పరిధిలోని యాగంటి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చల్లా శ్రీలక్ష్మికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలల్లో రాష్ట ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వి.రామచంద్రారెడ్డి,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్‌లను అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని కోరుకున్నట్లు ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి,యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,చల్లా చైతన్యరెడ్డి,చల్లా సాయిచరణ్‌రెడ్డి మరియు కార్యకర్తలు,అభిమానులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ప్రెస్ కాన్ఫరెన్స్



**కర్నూలు, మార్చి 11, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఈ నెల 13 వ తేదీన పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు.. టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ అనంతపురంలోను, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కౌంటింగ్ కర్నూలు లో జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 74 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 27 పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కర్నూలు, నంద్యాల జిల్లాలలో 6 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ వివరించారు. ఓటర్ల సంఖ్య, ఓటర్ స్లిప్‌ల పంపిణీ పట్టభద్రుల ఓటర్లు 61,633 ఉన్నారని, ఉపాధ్యాయ ఓటర్లు 5,391 మంది ఉన్నారని మరియు స్థానిక సంస్థల ఓటర్లు 1178 మంది ఉన్నారని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లకు 93%, టీచర్స్ ఓటర్లకు 89%, స్థానిక సంస్థల ఓటర్లకు 100 శాతం ఓటర్ స్లిప్స్ పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ వివరించారు..పోలింగ్ సిబ్బంది నియామకంగ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 74 మంది పీవోలు, 74 మంది ఏపీవోలు,148 మంది ఓ పి ఓ లను నియమించామన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 27 మంది పిఓలు, 27 మంది ఏపీవోలు,54 మంది ఓపిఓలను నియమించామన్నారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలను 16 రూట్లుగా విభజించి 16 మంది జోనల్ ఆఫీసర్లను, 17 మంది రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు.. అభ్యర్థులుగ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి 49 మంది అభ్యర్థులు,టీచర్స్ ఎమ్మెల్సీకి 12 మంది అభ్యర్థులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారన్నారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల వివరాలుడిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ లను మూడు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.. ఆదోనిలో సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, కర్నూలులో సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, పత్తికొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు...ఇక్కడే స్ట్రాంగ్ రూమ్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు..కౌంటింగ్స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో జరుగుతుందని పేర్కొన్నారు. పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్సులను పటిష్ట బందోబస్తు నడుమ అనంతపురం కౌంటింగ్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు.. స్ట్రాంగ్ రూమ్ లలో సీసి కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పొలిటికల్ పార్టీ ల ప్రతినిధులు స్ట్రాంగ్ రూమ్ పరిధిలో ఉండే అవకాశం కూడా కల్పించామన్నారు. వెబ్ కాస్టింగ్ ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, 56 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీ కూడా ఏర్పాటు చేశామన్నారు. డ్రై డే ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా అంతటా పోలింగ్ కు 48 గంటలు ముందు అనగా 11 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 13 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు, అలాగే కౌంటింగ్ రోజు 16 వ తేదీన కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రై డే డిక్లేర్ చేశామన్నారు. ఈ సమయంలో ఎలాంటి మద్యం షాపులు తెరవకుండా కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పబ్లిక్ హాలిడేఈ నెల 13 వ తేదీ పోలింగ్ మరియు 16 వ తేదీన కౌంటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్లు, కౌంటింగ్ సెంటర్ లకు వినియోగించే భవనాలు, విద్యా సంస్థలకు పబ్లిక్ హాలిడే ప్రకటించడం జరిగిందని అన్నారు.48 గంటలు ముందుగా ప్రచారం నిషేధంఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పోలింగ్ కు 48 గంటలు ముందుగా ప్రచారంపై నిషేధం విధించామన్నారు. 11 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల ద్వారా గాని, బల్క్ ఎస్ఎంఎస్ ల ద్వారా గాని, ఇతరత్రా ఏ విధమైన ప్రచార కార్యక్రమాలు గాని నిర్వహించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.పది రకాల ఓటరు గుర్తింపు కార్డులుఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలలో ఓటర్ గుర్తింపు కార్డు గా 10 రకాల కార్డులను అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ ను కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కౌంటింగ్ కి సంబంధించి ప్రతి అభ్యర్థి ఒక కౌంటింగ్ ఏజెంట్ ని నియమించుకోవచ్చన్నారు..ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ లో గుర్తులు ఉండవని, అభ్యర్థుల పేరుకు ఎదురుగా అంకెల తోనే ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. అడిషనల్ ఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ సరిహద్దుల్లో 12 చెక్పోస్టులు ఏర్పాటు చేశామని, ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్కార్డులు ఏర్పాటు చేశామని, బందొబస్తు కోసం 1124 మందిని పోలీసులను నియమించామని తెలిపారు.ప్రెస్ కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

### -గ్రాడ్యుయేట్లకు 61 పోలింగ్ స్టేషన్లు, టీచర్లకు 30 పోలింగ్ స్టేషన్లు -స్థానిక సంస్థలకు 3 పోలింగ్ స్టేషన్లు



**నందా ్యల, మార్చి 11, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ, పట్టభ ద్రుల స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లాకలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఆర్వో పుల్లయతో కలిసి పోలింగ్ ఏర్పాట్లపై మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రులు 54,929 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 38,695 మంది, స్త్రీలు 16,230 మంది ఉన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి మొత్తం ఓటర్లు 4426 ఉండగా, ఇందులో పురుషులు 2806, స్త్రీలు 1619 ఉన్నారు. పట్టభ ద్రులకు 61, టీచర్లకు 30 పోలింగ్ స్టేషన్లు, స్థానిక సంస్థలకు 3 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్నిపోలింగ్ స్టేషన్లలో ఓటర్లు ఓట్లు వేసేందుకు వసతులు సమకూర్చామన్నారు. లోకల్ అథారిటి ఎన్నికలకు సబంధించి డోన్ డివిజన్ 171, నంద్యాల్లో 242, ఆత్మకూరు డివిజన్‌లో 168 మంది కలిసి 578 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 9 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించామని అదనపు భద్రతతో పోలింగ్ నిర్వహిస్తామన్నారు. విడియోగ్రాఫర్లను వెబ్‌కాస్టింగ్‌ను అమలుచేస్తున్నామన్నారు. 473 మంది పోలింగ్ అధికారులకు రెండు దఫాలుగా శిక్షణ ఇచ్చామన్నారు. పోలింగ్ తీరును పూర్తిగా సిసి పుటేజ్ ద్వారా కమాండ్ కంట్రోల్‌రూం. రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం వీక్షిస్తుందన్నారు. పోలింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిక్షించేందుకు 118 మంది మైక్రో పరిశీలకులకు శిక్షణ ఇచ్చిన నియమించామన్నారు. 15 రూట్లను ఏర్పాటు చేసి 15 మంది సెక్టోరియల్ అధికారులకు అధికారాలు ఇచ్చి ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా జరిగేందుకు 29 మండలాల్లో ఎన్‌సిసి స్కాడ్‌లను నియమించి నిఘా ఉంచామన్నారు. ఓటరు స్లిప్పులను 97 శాతం ఓటర్లకు పంపిణి చేసినట్లు కలెక్టరు తెలిపారు.

## ఈనెల 17 లోపల ఆర్బీకేలో ఈ-పంట నమోదు చేసుకోవాలి -జిల్లా వ్యవసాయ అధికారి



**నందా ్యల, మార్చి 11, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని రబీసీజన్‌లో ఈ-పంట నమోదుకు ఈనెల 17వ తేదిలోపల అయా గ్రామాల్లోని ఆర్బీకే సెంటర్లలో నమోదుచేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు శనివారం తెలిపారు. నంద్యాల జిల్లాలో ఇప్పటి వరకు 2022-23లో రబీసీజన్‌లో 4,08,499 ఎకరాల్లో ఈ-పంట నమోదు కెవైసీ పూర్తిచేయడం జరిగిందన్నారు. అన్నిగ్రామాల్లో ముసాయిదాలు పెట్టడం జరిగింది. సమాజిక తనిఖీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆర్బీకెల్లో ఈనెల 17 వరకు సామాజిక తనిఖీ కొరకు ఉంచబడుతుంది. మార్పులు,చేర్పులు అనంతరం తుది జాబితాను మార్చి 20 లోపల అర్బీకేల్లో ప్రదర్శించడం జరుగుతుంది.రైతులు ఆర్బీకె కేంద్రాల్లో ఉన్న ముసాయిదా జాబితాలో ఉన్న మార్పులను, చేర్పులను మీ గ్రామంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంటు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంటు, వివిఎస్‌ఏలను సంప్రదించి ఏమైనా అభ్యంతరాలుంటు రాతపూర్వకంగా తెలియపరచాలి. ఈక్రాఫ్ రబీ సవరణ కొరక ఇదే అఖరీ అవకాశం, తుదిజాబితా తరువాత ఎటువంటి మార్పులు, చేర్పులు చేయబడవని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు తెలిపారు. రైతులందరు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## గో సంరక్షణకు రూ.లక్ష విరాళం

**మంత్రాలయం, మార్చి 11, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలకు ఓ భక్తుడు రూ.లక్ష విరాళం అందించినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు బెంగళూరు పట్టణానికి చెందిన కృష్ణమూర్తి అనే భక్తుడు గో సంరక్షణకు ఈ విరాళం అందించినట్లు పేర్కొన్నాడు.విరాళం అందించిన భక్తుడిని శ్రీమఠం

## బృహత్తర ప్రణాళిక రూపకల్పనపై సమీక్ష



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి11, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్ర బృహత్తర ప్రణాళిక రూపకల్పనపై శనివారంనాడు విజయవాడలోని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి ఆధ్యక్షతన క్యాంపు కార్యలయంలో దేవదాయ ముఖ్యకార్యదర్శి(పూర్తి అదనపు బాధ్యత) మరియు దేవదాయశాఖ కమీషనర్ డా.ఎం.హరిజవహర్‌లాల్,శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న,దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరు ఎస్.శ్రీనివాసరావు,దేవదాయశాఖ ప్రధాన ఈఈ దుర్గేష్,దేవస్థానం ఈఈ రామకృష్ణ,తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో బృహత్తర ప్రణాళిక రూపకల్పన సంస్థలైన ద్రోణా కన్సల్టేన్సీ క్రియేటివ్ కన్సల్టేన్సి మరియు దేవస్థానానికి సాఫ్ట్‌వేర్ రూపొందించిన నైన్ అండ్ నైన్ సంస్థ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి మాట్లాడుతూ రాబోయే 25-30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకోని బృహత్తర ప్రణాళికను రూపొందించమని ఆదేశించారు.ముఖ్యంగా భక్తుల సౌకర్యాల కల్పన మరియు క్షేత్రాభివృద్ధి ప్రాతిపదికగా ప్రణాళికలలో ఆయా అంశాలను పోందుపర్చాలన్నారు.క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్యా రోజురోజుకూ పెరుగుతున్న కారణంగా క్యూకాంప్లేక్స్ నిరా ్మణాన్ని ప్రధాన అంశంగా గుర్తించాలన్నారు.హటకేశ్వరం వద్ద విశాలమైన టోల్‌ప్లాజా నిర్మాణానికి ప్రణాళికలను రూపోందించాలన్నారు.మొత్తం మీద బృహత్తర ప్రణాళికలకు సంబందించిన ఆయా ప్రతిపాదలన్నింటిని నెలరోజుల్లోగా సిద్ధం చేయాలన్నారు.తరువాత జరిగే సమీక్షా సమావేశంలో ఈ అంశాలని ్నంటిని తిరిగి సమీక్షించడ ం జరుగుతుందన్నారు.

## నగరేశ్వరస్వామి ఆలయంలో పూజలు



**ఆదోనిలీగల్, మార్చి11, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో సంకష్టహర చతుర్థి వ్రత పూజలను శనివారం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

## జిల్లా వైద్యాధికారి అకస్మిక తనిఖీలు



**నందా ్యల హాస్పటల్, మార్చి 11, ప్రభాతవార్త:** జిల్లా వైద్యాధికారి నంద్యాల అర్బన్ హెల్త్ సెంటర్లను అకస్మికంగా తనిఖీచేశారు. మార్చి 14న నిర్వహిస్తున్న నులిపురుగుల నిర్మూలన దినాన్ని పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ అదేశించారు. పట్టణంలోని ఎంఎస్ నగర్, గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్లను అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు అల్‌బెండజోల్ 400 ఎంజి నులిపురుగుల మాత్రల పంపిణి వివరాలు, కార్యక్రమ పర్యవేక్షణ ఏర్పాట్ల గురించి వైద్యాధికారులకు వివరించారు. 1 నుంచి 19 సంవత్సరాల లబ్దిదారుల వివరాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, అందులో ప్రీ స్కూల్, 3-6 సంవత్సరాల పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం 100 శాతం విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా వైద్యులు, వైద్యసిబ్బంది అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు వహించాలని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా ఇన్‌చార్జి అధికారి డా.కాంతారావు నాయక్ తెలిపారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వెంట ప్రోగ్రామ్ పర్యవేక్షణ అధికారులు, డా.చంద్రశేఖర్ తదితరులున్నారు.

## ట్యాంకు నిర్మాణానికి రూ.60వేలు విరాళం

### ఆమ్ ఆద్మీపార్టీ రాయలసీమ ఈ జోన్ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి



**బనగానపల్లె, మార్చి11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ పై గల హిందూ స్మశానవాటిక వద్ద ట్యాంకు నిర్మాణానికి ఆమ్ ఆద్మీపార్టీ రాయలసీమ ఈ జోన్ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి రూ.60వేల విరాళాన్ని అందజేశారు.శనివారం పట్టణానికి చెందిన ఎస్టీ సంఘం,తెలుగు సంఘం,ఉప్పర సంఘం,వడ్డెర సంఘం సభ్యులు బీవీ సుబ్బారెడ్డిని కలిసి హిందూ స్మశానవాటికలో అంత్యక్రియల అనంతరం కాళ్లను,చేతులను శుభ్రపరుచుకునేందుకు నీటి వసతి లేక పలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకుపోయారు.దీంతో బీవీ సుబ్బారెడ్డి స్పందించి ట్యాంకు నిర్మాణానికి విరాళాన్ని అందజేశారు.ఇందుకు ఆయా సంఘాల సభ్యులు బీవీ సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య



**బేతంచెర్ల, మార్చి11, ప్రభాతవార్త:** పట్టణంలోని శేషారెడ్డి సీహెచ్‌సీ నందు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సూర్యపోగుల గిడ్డయ్య(26)అనే వ్యక్తి కడుపునొప్పి తాళలేక శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు.గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న గిడ్డయ్య పలుచోట్ల వైద్యం చేయించుకున్న నయంకాకపోవడంతో ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందాడు.మృతుడికి భార్య చాందీనితోపాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.దీని పై హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్ కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లెకు తరలించినట్లు తెలిపారు.

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

### ర్ట్రాష ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

**కర్నూలు, మార్చి 11, ప్రభాతవార్త :** ఇంటర్మీడియేట్ మొదటి, రెండవ సంవత్సరపు పరీక్షలు మరియు పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు మరియు సంబంధిత శాఖల అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అదేశించారు.శనివారం విజయవాడ నుండి ఇంటర్మీడియేట్ మరియు పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు మరియు సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3వ తేది నుండి 15వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 3349 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఏప్రిల్ 17 మరియు 18వ తేదీలలో కంపోసిట్ మరియు ఒకేషనల్ పరీక్షలు కూడా నిర్వహిస్తారన్నారు. డిప్యూటీ డిఈఓలు మరియు ఎంఈఓలు అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్ష నిర్వహణకు అవసరమైన విద్యుత్, మంచి నీరు, బల్లలు తదితర సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు... పరీక్షల సజావుగా నిర్వహణకు గాను 156 ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా స్థాయిలో పదవ తరగతి పరీక్ష సజావుగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అసౌకర్యం కలగకుండా, వీలైనన్ని ఆర్టీసి బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు మొబైల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది అందరూ కూడా వారి మొబైల్ ఫోన్ లను చీఫ్ సూపర్వైజర్ గదిలో భద్రపరచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న ఇంటర్నెట్ కేంద్రాలు మరియు జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలన్నారు.



## గిరిజనుల వలసల నివారణే లక్ష్యం



**కొత్తపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:** గిరిజనుల వలసల నివారణే లక్ష్యంగా వారి ఉపాధి కల్పనకు పరిశోధన చేస్తున్నామని ఆంధ్ర యూనివర్సిటి ప్రొపెసర్ డాక్టర్.రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపల్లి, ఎర్రమఠం,ముసలిమడుగు, పెద్దగుమ్మడాపురం,శివపురం, ఎదురుపాడు చెంచుగూడెంలలో వలసలపై బృందం సర్వే నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గిరిజన గ్రామాల్లో వలస కూలీల స్థితిగతులపై పరిశోధన చేస్తున్నామని, ఎవరైనా వలస కూలీలు ఉంటే వారి వివరాలు సేకరించి నేషనల్ ట్రైబల్ మైగ్రేషన్ సపోర్టు పోర్టల్‌లో అప్లోడ్ చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజనుల వలసల నివారణతో పాటు ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు.

## నిత్యన్నదాన వితరణకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, మారి ్చ11, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు గుంతకల్లు వాస్తవ్యులు గుగల్లు విరేష్ కుటుంబ సభ్యులు రూ.1,47,400/-ల విరాళమును,అదే విధంగా నెల్లూరు వాస్తవ్యులు వనగూర్ శశిధర్ శ్రీనివాస్ దంపతలు రూ.1,00,000/-ల విరాళమును దేవస్థానం సహాయ కార్యనిర్వహణాదికారి ఫణిధర్‌ప్రసాద్ కు దాతలు విరాళమును విడివిడిగాఅందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## జెడీపాఠశాలలో బాలికలకు అత్మరక్షణ కోసం శిక్షణ

**పగిడ్యాల, మార్చి 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల జెడ్పీపాఠశాలలో శనివారం బాలికలకు అత్మరక్షణ కోసం ప్రత్యేకంగా శిక్షణకు శ్రీకారం చుట్టారు. జూడో జాతీయ క్రీడాకారుడు కరాటే శిక్షకుడు షేక్ సయ్యద్ భాష బాలికలకు అత్మరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. బాలికలు దదువు పూరైనా ఉద్యోగచేస్తున్న సమయంలోకానీ నిజజీవితంలో కానీ అత్మరహణ కోసం కరాటే ఎంతో అవరసమనీ తమంతకు తాము రక్షించు కోవలసిన అవసరం ఎంతైనా అవసరమనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానపాధ్యాయలు మధుసూధనరావు, శ్రీకాశ్రీతోకల పీతాంబరరెడ్డి, ఉపాధ్యాయులు బాలికలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**పత్తికొండ, మార్చి 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డివిజన్ ప్రెసిడెంట్ నాగరాజు,కార్యదర్శి మల్లికార్జునలు డిమాండ్ చేశారు. శనివారం ఏపి జెఏసి అమరావతి పిలుపుమేరకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించానలి నల్లబ్యాడ్జీలతో విధులు నిర్వహించి రెవెన్యూ విభాగపు అధికారి కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని తహశీల్దార్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మెజార్టీ ప్రైవేట్, ప్రభుత్వ టీచర్లు రూపాయి డాక్టర్ వైపే



రూపాయి డాక్టర్

**అనంతపురం కల్చరల్, మార్చి 11 ప్రభాతవార్త**

అధికార పార్టీ అభ్యర్థి తన స్కూల్‌లో పని చేస్తున్న ప్రైవేట్ టీచర్ల సంక్షేమాన్ని ఏరోజు పట్టించుకోలేదు కానీ వాళ్లఓట్లతో అందల మెక్కాలనుకుంటున్నాడు. ఆ కోటను బద్దలు కొట్టాడని,ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్ల అభిమానాన్ని రూపాయి డాక్టర్ చూరగొన్నారని, శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి టీచర్లు,మద్ధతుదారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెజార్టీ ప్రైవేట్ టీచర్లు, ప్రభుత్వ టీచర్లు రూపాయి డాక్టర్ వెంట ఉన్నారనే ఇంటెలిజెన్స్ రిపోర్టు రావడంతో ఆయనను కేసులో ఇరికించి, ఈరెండు రోజులు ఇబ్బంది పెట్టి పోల్ మానేజ్‌మెంట్‌లో అక్రమాలు చేసి గెలవాలనే పన్నాగంతో ఆయన అరెస్టుకు తెరలేపినట్లు తెలుస్తోందని అన్నారు. కరోన ఫస్ట్ వేవ్‌లో ప్రాణాన్ని పణంగా పెట్టి సమాజానికి టీచర్లకు చేయి పట్టుకుని మరీ చికిత్స చేసిన ఒక డాక్టర్ మీద ఇన్ని కుట్రలు అవసరమా..? గత ఆరు నెలల నుంచి ఎన్నో కుట్రలు కుతంత్రాలు ఒక డాక్టర్ అందునా విదేశాల్లో చదువుకుని కోట్ల జీతాలు వదిలసి తన దేశం కోసం వచ్చిన మేధావి మీద ఒకటి కాదు రెండు కాదు ఎన్నో కుట్రలు. అధికార పార్టీ అభ్యర్థి ఏకంగా బాక్సులలో కరపత్రాలు పెట్టి మరీ పంచినా, అది స్టేట్ మొత్తం న్యూస్ వచ్చినా ఒక్క కేసులేదు. ఇప్పుడు పార్టీ ఫండ్ తెచ్చుకుని, విచ్చల విడిగా డబ్బులు పంచుతున్నారు. అయినా ఒక్క కేసు లేదు. అలాంటిది రూపాయి డాక్టర్ డబ్బులు పంచుతున్నాడని, కేసు పెట్టడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా.. అన్నట్లు ఆయన వాహనాన్ని సీజ్ చేశారు. ప్రాణదానం చేసే ఆసుపత్రిలో కూడా పోలీసులతో రైడ్ చేయించారు. డా.చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఆరు నెలలుగా నేను నాతో ఉన్న టీచర్లు ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని, ఎన్నో కుట్రలను ఎదుర్కొని నిలబడ్డామని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయుల తరుపున ధీటుగా పోరాడుతున్నామని అందుకే తన మీద తనతో ఉన్న టీచర్ల మీద కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని, అరచేయి అడ్డుపెట్టి సూర్యున్ని ఆపడం ఎవరి తరం కాదని తెలిపారు.